తెలుగు డైలీ డిజిటల్

# సిరి

...People Voice | www.siridaily.com

సోమవారం, జనవరి 06, 2025 | సంపుటి-1 సంచిక-26 పేజీలు - 6

The Largest Readers Local Digital





## లింగాయత్‌ల మద్దతు మరువలేనిది

- జిల్లా భవనం నిర్మాణానికి కృషి చేస్తా
- ప్రతి ఎన్నికల్లో లింగాయత్ సమాజం నా వెంటే ఉంది
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

6

## హుస్నాబాద్‌కు వన్నె తెస్తా

### పర్యాటక ప్రాంతంగా.. ఎల్లమ్మ చెరువు

- రూ.18 కోట్లతో చెరువు కట్ట అభివృద్ధి
- మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తా
- ప్రభుత్వ స్థలాలను గుర్తించి ట్రాఫిక్ పార్క్ ఏర్పాటు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మైనారిటీ గురుకులం ఆకస్మిక తనిఖీ
- విద్యార్థినులతో క్యూ పాటిస్తూ కలిసి భోజనం చేసిన మంత్రి
- విద్యార్థినుల ఆరోగ్యపరమైన అంశాలలో జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచన

5





## అభాగ్యులను ఆదుకునేదెవరు?

- జిల్లాలో 200 మందికి పైగా నిరాశ్రయులు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- మానవత్వం చాటుతున్న దాతలు

### చెట్లు..అరుగులే ఆవాసాలు - కనికరిస్తే కూడు.. లేకుంటే పస్తులు

ఎవరికీ పట్టని అభాగ్యులు వారు.. అనారోగ్యంతో కొందరు, మతిస్థిమతి లేక మరికొందరు.. ఏ ఆసరా లేక నరకాన్ని అనుభవిస్తున్నారు. ఎవరైనా దయ తలిస్తేనే వారి కడుపు నిండేది.. లేదంటే పస్తులు ఉండాల్సిందే. ఏ ఆశ్రయం లేక, ఎక్కడ తలదాచుకోవాలో తెలియక.. పగటి పూట చెట్ల కింద, రోడ్ల పైన.. రాత్రి అయితే దుకాణాల అరుగుల మీద సేదతీరుతున్న వీరిని అధికారులు సైతం పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రమైన మెదక్‌లో ఎక్కడెక్కడి నుంచో వచ్చిన అనాథలు, నిరుపేదలు సుమారు వందమందికి పైగా ఉంటారని అంచనా. ఆలనాపాలన చూసేవారు లేక చాలామంది అభాగ్యులు వానకు తడుస్తూ..ఎండకు ఎండుతూ.. చలికి వణుకుతూ దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారు. - రామాయంపేట, (సిరిన్యూస్)

వివరాలు 2లో

## ఆత్మ రక్షణకు కరాటే దోహదం




- కరాటే వ్యాయామంగాను పనికొస్తుంది
- మహిళలు తమ రక్షణ కోసం కరాటే ను నేర్చుకోవాలి
- నీలం మధు ముదిరాజ్
- సక్సెస్ షోటోకాన్ కరాటే 8 వ రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం
- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి ప్రారంభించిన నీలం మధు

6

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు

- మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి
- జీడిపల్లి గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్పీ

5



## బొప్పన్‌పల్లి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ



సిరి న్యూస్ కథనానికి స్పందన

పడిపోయిన విద్యుత్ స్తంభం అనే శీర్షికతో ఆదివారం సిరి న్యూస్ లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. విద్యుత్ శాఖ అధికారులు శనివారం బొప్పన్ పల్లి రైతులతో మాట్లాడారు. పడిపోయిన విద్యుత్ స్తంభాన్ని పైకి లేపి ట్రాన్స్ ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరాను పునరుద్ధీకరించారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి కృషి చేసిన సిరి న్యూస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

- ఝరాసంగం, సిరి న్యూస్:

# అభాగ్యులను ఆదుకునేదెవరు?



- చెట్లు.. అరుగులే ఆవాసాలు
- కనికరిస్తే కూడు.. లేకుంటే పస్తులు
- జిల్లాలో 200 మందికి పైగా నిరాశ్రయులు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- మానవత్వం చాటుతున్న దాతలు



**రామాయంపేట, డిసెంబర్ 5 (సిరిన్యూస్):** అనాథలు, నిరాశ్రయులకు జీవించే హక్కు కనిపించాలని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. పట్టణాలు నగరాల్లో రాత్రి బస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను ఆదేశించింది. ప్రతి కేంద్రంలో నీరు, ఆహారం, మరుగు దొడ్లు, పడుకునేందుకు వసతి కల్పించాలని సూచించింది. వీటిని మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాల్సి ఉంటుంది. అనాథలకు ఆవాసం కల్పించి వారికి ఇంత తిండి పెట్టించాల్సిన బాధ్యత కూడా మున్సిపాలిటీలదే. పట్టణంలో ఎక్కడో ఒకచోట వారికి ఆవాసం ఏర్పాటు చేసి వారు ఉండటానికి ఆశ్రయం ఇవ్వడంతో పాటు ఆకలి తీర్చాలి. అయితే ఏ ఆశ్రయం లేక రోడ్లమీద దుకాణాల వద్ద సేద తీరుతున్న వీరిని అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. జిల్లా అధికారులైనా స్పందించి అనాథలు, అభాగ్యుల గురించి పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## దుకాణాల ముందు ఇలా..

ఏ ఆశ్రయం లేని వారికి దుకాణాల ఆవరణలు, చెట్లే దిక్కవుతున్నాయి. రాత్రివేళ వ్యాపారులు తమ వ్యాపారాలను ముగించుకొని దుకాణాలకు తాళాలు వేసి వెళ్లిపోగానే అనాథలు అభాగ్యులంతా ఆ దుకాణాల వద్దకు చేరుకుంటారు. అక్కడే అరుగుల మీద నిద్రకు ఉపక్రమిస్తారు. మెదక్ జిల్లా కేంద్రంతో పాటు రామాయంపేట తూప్రాన్ పట్టణాల్లో ఊరికి దూరంగా చెట్ల కింద చిన్నపాటి తాడిపత్రిలతో నివాసం ఏర్పాటు చేసుకుని ఏళ్ల నుంచి ఒంటరిగా జీవిస్తున్నారు.

## అందని పునరావాసం..?

అనాధలకు ఆశ్రయం కల్పించేందుకు పునరావాస కేంద్రానికి తరలి ◌ంచాల్సి ఉండగా అధికారులు పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రమైన మెదక్‌లో పనరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ అనాథలు ఎంతమందికి ఆశ్రయం కల్పించారన్నది స్పష్టత లేదు. స్థానిక మున్సిపల్ అధికారులు నిరాశ్రయులను గుర్తించి పునరావాస కేంద్రానికి తరలించాల్సిన బాధ్యతను మర్చిపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

# ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

- మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది
- రూ.లక్ష ఆస్తి నష్టం..
- బాధితుడు కనకయ్యకు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ ఆర్థిక సాయం





**గుమ్మడిదల, జనవరి 5 సిరి న్యూస్:** మండల కేంద్రమైన గుమ్మడిదలలో ప్రమాదవశాత్తూ గడ్డివాము దగ్ధమైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గుమ్మడిదల గ్రామానికి చెందిన జిన్న కనకయ్య గడ్డివాము ప్రమాదపుశాత్తూ దగ్ధమైంది. తన వ్యవసాయ పంట పొలంతో పాటు ఇతరుల వద్ద దాదాపు 1500 గడ్డి మోపులను కొనుగోలు చేసినట్లు బాధితుడు తెలిపాడు తనకు పశువులు ఉన్నాయని వాటికోసం గడ్డిని వాముగా పేర్చామని గడ్డి దగ్ధం కావడంతో దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని కనకయ్య తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. ఆర్థిక సాయం అందజేత స్థానికుల సమాచారం మేరకు విషయం తెలుసుకున్న సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సంఘటన స్థలం చేరుకొని నష్టపోయిన రైతు జిల్లా కనకేశకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ లో గంజాయి పట్టివేత

- 896 గ్రాముల స్వాధీనం..

**పటాన్‌చెరు, జనవరి 5 సిరి న్యూస్:** గంజాయి కట్టడికి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికిని క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో సఫలం కావడం లేదు.. ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామికవాడగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో గంజాయి పట్టుబడుతోంది. తాజాగా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న ఒకరిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన దీపక్ కుమార్ గత కొంతకాలంగా ఇస్నాపూర్ కేంద్రంగా ఎండు గంజాయి విక్రయిస్తున్నాడు. నమ్మదగిన సమాచారం మేరకు.. ఆదివారం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ మెదక్ అధికారులు దాడి చేసి 860 గ్రాములు ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.



# గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసెందుకే సీఎం కప్

- సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్
- చింతమడక, మల్యాల టీంల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్
- విన్నర్‌గా నిలిచిన మల్యాల టీం.. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా రమేశ్
- విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన సాదుల పవన్ కుమార్



**సిద్దిపేట, జనవరి 5 (సిరి న్యూస్):** సిద్ది పేట్ మినీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి క్రికెట్ కప్-2024 సీజన్ 1ను కాంగ్రెస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వస్తున్నారు. ఈ టోర్నీలో భాగంగా ఆదివారం చింతమడక, మల్యాల టీంల మధ్య మ్యాచ్ నిర్వ హించారు. ఈ మ్యాచ్ లో మల్యాల టీం విన్నర్ గా నిలిచింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన సిద్ది పేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ మ్యాచ్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన రమేశ్ (మల్యాల టీం)కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ షీల్డ్ ను అందజేశారు. సాదులపవన్ కుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా నిర్వీ ర్యం చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వతహాగా క్రీడా ప్రేమికుడు, క్రీడాకారుడని చెప్పారు. యువత చెడుసావా సాలకు అలవాటు కాకుండా ఉండేందుకు క్రీడలను ప్రోత్స హించే అనేక చర్యలు చేపట్టారని చెప్పా రు. సీఎం రేవంత్ క్రీడలకు కనీవినీ ఎరు గని స్థాయిలో నిధులు కేటాయించారని తెలిపారు. క్రీడాకారులు జిల్లాస్థాయి లో, రాష్ట్రస్థా యి విజేతలుగా నిలిచిన జట్లు, క్రీడాకారులకు బహుమతులు అంద జేశారు. శివ,నరేష్,నాగేష్,చిర్రం. ఆంజ నేయు లు, అఖిల్, క్రీడాకారులు, కాంగ్రె స్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం !

- స్థానిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం !
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- మహిళల కోసం ప్రత్యేక పథకాలను అమలు చేయాలి
- ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్



**సంగారెడ్డి టౌన్, జనవరి 5(సిరి న్యూస్)** సంగారెడ్డి జిల్లాలో తమ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్య కర్త కృషి చేయా లని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ ఆయన పిలుపు నిచ్చారు. ఆదివారం సంగారెడ్డిలో కార్య కర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ జిల్లాలో సంస్థాగత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తుందని ఆయ న అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెర వేర్చాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం ఢిల్లీ మాజీ ముఖ్య మంత్రి కేజ్రీవాల్ అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగుతున్నందున అక్క డ ఓటర్ లిస్టులను పేర్లను బిజెపి ప్రభుత్వం తొలగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో వార్డులలో తమ పార్టీ బలో పేతం కోసం కృషి చేయాలని ఆయన మహిళలకు పిలుపు నిచ్చారు. మహిళలపై దాడులు జరుగుతు న్నాయని ఆయన పేర్కొన్నారు. నిరుపే దలకు ఇళ్ల స్థలాలు ఇండ్లు నిరుద్యోగులకు ఉద్యోగాలు వృద్ధులకు వికలాంగులకు నెలకు 5000 పెన్షన్ పంపిణీ చేయాలి ఆయన సూ చించారు. అనంతరం సంగారెడ్డి పట్టణ మహి ళా అధ్యక్షురాలు బొం గుల ఉమారాణి మాట్లా డుతూ మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేయా లని ఆమె డిమాండ్ చేశారు. సంగారెడ్డి పట్టణంలో పార్టీ బలోపేతం కోసం తమ వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు. పార్టీలో మేధావులు ప్రజలు మహిళలు పాల్గొనాలని ఆమె సూ చించారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులు సంగారెడ్డి మహిళా అధ్యక్షురాలు బొంగుల ఉమారాణి అధ్యక్షత వహించారు. ఎస్ లక్ష్మి, శోభ, గీత, ప్రమీల, చంద్రకళ, రమా దేవి, నిర్మల రమేష్ శివ ప్రశాంత్ సిద్దు పాల్గొన్నారు. సదాశివపేట, సంగారెడ్డి పట్ట ణాలకు చెందిన మహిళలు కార్యకర్తలు పార్టీలో చేరారు.

# సంగారెడ్డి జిల్లా పీఎస్టీల సంఘం ఎన్నిక ఏకగ్రీవం

## ఫోటో స్టూడియో,వీడియోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షులుగా సుప్పాల శ్రీనివాస్

**సంగారెడ్డి జనవరి 5 సిరి న్యూస్:** సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం ఆది వారం స్థానిక విద్యా భారతి స్కూల్లో జిల్లా లోని అన్ని మండలాల పిఎస్టీలు, జిల్లా కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి జిల్లా అధ్యక్షుని, ప్రధాన కార్యదర్శి సెక్రటరీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణం, కొండాపూర్ మండలం , జహీరాబాద్ పట్టణము మండలము, హత్నూర మండ లము, చౌటకూర్ మండలము, పుల్కల్ మండలము, ఆర్సిపూర్ మండలం, పట్టణము మునిపల్లి మండలము, వట్పల్లి మండలము, నారాయణఖేడ్ డివిజన్ మరియు పట్టణము మండలం, అధ్య క్షులు కార్యదర్శులు, కోశాధికారులు... పెద్ద ఎత్తున పాల్గొని ఏకగ్రీవంగా జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ ని అధ్యక్షునిగా, మందాపురం శ్రీకాంత్ ని ప్రధాన కార్యదర్శిగా, పుట్టి బాలరాజును జిల్లా కోశాధికారిగా అందరూ ఎన్ను కోవడం జరిగింది. ఇట్టి ఏక ఏకగ్రీవ తీర్మారాన్ని ఆర్సిపూర్ అధ్యక్షులు అనిల్ కుమార్ , జహీరాబాద్ అధ్యక్షులు రాజు,



కొండాపూర్ సీనియర్ ఫోటోగ్రాఫర్ జనార్దన్, ముగ్గురు కలిసి ఈ యొక్క ఏకగ్రీవ తీర్మానాన్ని వారి సమక్షంలో అందరి అభిప్రాయం తీసుకొని ప్రక టించడం జరిగింది.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- 35ఏళ్లతర్వాత కలిసిన జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థులు
- నాటి జ్ఞాపకాలను పంచుకున్న స్నేహితులు, వారి గురువులు



**సంగారెడ్డి, జనవరి 5 సిరి న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్పగూర్ 1990 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. వారి కి విద్యాబుద్ధులు చెప్పిన గురువులు లింగా గౌడ్ ,కృష్ణయ్య నాగేంద్రమ్మ టీచర్, సావిత్రి టీచర్, విచ్చేసి, విద్యార్థులలో కలిసిపోయి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసు కుంటూ ఉన్నత స్థాయికి చేరుకున్న వారి శిష్యులను చూసి ఆనంద పడుతూ అంద రిని దీవించినారు. మరియు చాలా సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు వారి భాల్యగుర్తులను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయ పలకరింపులతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# అంగన్వాడీ కేంద్రం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు

- ప్రహరీగోడ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్నపిల్లలు
- ఫెన్సింగ్ ఏర్పాటు చేయించిన సామాజిక సేవకుడు వరిగుంతం కృష్ణ



**హత్నూర, జనవరి 5( సిరి న్యూస్):** యువజన కాంగ్రెస్ మెదక్ జిల్లా ప్రధాన కార్య ద ర్శి, సామాజిక సేవకుడు, గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత హత్నూర్ మండలం నస్తీ పూర్ గ్రామానికి చెందిన వరిగుంతం కృష్ణ ఆదివారం వారి స్వగ్రామం నస్తీపూ ర్ లో ని అంగన్వాడీ కేంద్రం చుట్టూ ఫెన్సింగ్ ను ఏర్పాటు చేశారు. గత కొన్నేళ్లుగా అంగ న్వాడీ భవనానికి ప్రహరీ గోడ లేక చిన్న పిల్లలు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వారు తెలిపారు.సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలుమార్లు అధి కారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. పుట్టిన ఊరికి సేవ చేయాలనే ఆలోచనతో తన స్వంత ఖర్చులతో అంగన్వాడీ కేం ద్రం చుట్టూ సిమెంటు స్తంభాలను పాతి ఇనుప జాలితో ఫెన్సింగ్ ఏర్పాటు చేయ డం జరిగిందని వారు చెప్పారు.ఫెన్సింగ్ ఏర్పాటులో సహకారం అందించిన తోటి సహచరులు సతీష్,శేఖర్,దుర్గరాజు, గణేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

## ఆటో డ్రైవర్లకు అవగాహన




**శివంపేట్, జనవరి 5 (సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలో రోడు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. ఎస్ఐ మధుకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్ఐ శ్రీని వాస్, సిబ్బంది ఆధ్వర్యంలో శివంపేట బస్టాండ్లో ఆటో డ్రైవర్లతో రోడ్డు భద్రతపై అవ గాహన కల్పించారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని భద్ర తా నియమాలు పాటించాలని, నిబంధనలను అతిక్రమించకూడదని సూచించారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీక

- పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తా
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బండల మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



**పటాన్‌చెరు, జనవరి 5 (సిరి న్యూస్)** మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీక అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, గూడెం పల్లవి విక్రమ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు

- వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ
- విజేతలకు బహుమతులు అందజేసిన టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి, జనవరి 5( సిరి న్యూస్)** వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా ముత్యాల ముగ్గుల పోటీలు సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనిస్ హై స్కూల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, అడిషనల్ కలెక్టర్ మాధురి, మహిళా సీఐ ప్రమీల, వాసవి మా ఇల్లు స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్, కూచి తదితరులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలైన ముగురికి నగదు బహుమతితో పాటు కన్సోలేషన్, పార్టిసిపేషన్ బహుమతులు అందజేశారు.

# వేలాడుతున్న విద్యుత్ లైన్ తీగలు

## పట్టించుకోని అధికారులు



**శివంపేట, జనవరి 5 ( సిరి న్యూ స్)** శివంపేట మండలం గంగాయిపల్లి గ్రామానికి చెందిన తలారి సురేష్ పొలం మీదుగా వెళ్లే కరెంట్ లైన్ రైతులకు చేతులకు అందే అంత కింద కు వేలాడు తున్నాయి. వాటిని ఒక్క స్థంభం వేయమని సంబంధిత అధికారులైన శివ్వంపేట ఏ ఈ కి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పెడ చెవున పెడుతూ పట్టించుకోవటం లేదని, అదే గ్రామంలో గంగ చెరువు దగ్గర ఉన్న ట్రాన్స్ ఫార్మర్, పటేల్ కుంట దగ్గర నుండి రైతులకు వెళ్లే లైన్ తీగలు కిందకు వేలాడుతున్న పట్టించుకోవ డం లేదని రైతులు ఆవే దం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోకపోతే రైతు లకు ప్రమాదాలు జరుగుతాయాని రైతులు హెచ్చరించారు. ఈ విషయం పై లైన్ మెన్ ను వివరణ కోరగా నేను కూడా ఎన్ని సార్లు ఏ ఈ కి చెప్పిన పట్టించుకోలేదని తెలిపారు.

# కరాటే పోటీలో విద్యార్థి ప్రతిభ

- బంగారు పతకం సాధించిన హారిక
- మరో ఏడుగురికి మెడల్స్



**రామాయంపేట, జనవరి 5 (సిరిన్యూస్)** మెదక్ లో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలో రామయంపేట కస్తూరిబా విద్యాలయా నికి చెందిన హారిక బంగారు పతకాన్ని సాధించింది. 17 సంవత్సరాల లోపు విభాగంలో కే దినేష్ కూతురు హారిక బంగారు పతకం సాధించినట్లు కోచ్ హరి తెలిపారు. ఈమెతో పాటు మరో ఏడుగురు మెడల్స్ అందుకున్నారు.

# నీలి కుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**సంగారెడ్డి, జనవరి 5 ( సిరి న్యూస్)** సంగారెడ్డిలో నీలి కుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నీలి అంజయ్య మాట్లాడుతూ నీలి కుల సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి సుధీర్ కుమార్ , కోశాధికారి సంగమేశ్వర్, సభ్యులు చంద్రయ్య, లక్ష్మణ్, యాదయ్య, ప్రవీణ్, నారాయణ మూర్తి, వేణు, శ్రీనివాస్, ప్రకాశం, శివరాజ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే

# జయంతి వేడుకలు

- 12మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం
- సన్మాన గ్రహీతలకు సావిత్రి బాయి పుస్తకాలు అందజేత



**సంగారెడ్డి జనవరి 5(సిరి న్యూస్)** సమత బెట్టి ఫౌండేషన్ సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో ఆధునిక భారత ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పూలే 194వ జయంతి సంగారెడ్డి పట్టణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కన్వీనర్ గా ప్రశాంతి ముఖ్య వక్తలుగా డా. విజయలక్ష్మి ప్రగతి నర్సింగ్ హోమ్ జహీరాబాద్ నిర్వాహకులు, సంఘ సేవకులు హాజరు కాగా ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, సదాశివపేట ప్రిన్సిపాల్ సుమలత పాల్గొని ప్రసంగించారు. యూసఫ్ ఉపాధ్యాయులకు మోటివేషన్ చేశారు. మాదేవిని అనంతయ్య రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఫౌండేషన్ చైర్మన్ సభకు అధ్యక్షత వహించారు. ప్రోగ్రామ్ లో, బి,స్వర్ణలత ఫౌండేషన్ వైస్ చైర్మన్ పాల్గొన్నారు.ఇందులో వివిధ వర్గాలకు చెందిన 12 మంది ఉత్తమ మహిళల ఉపాధ్యాయులను గుర్తించి శాలువా, మెమెంటో, సావిత్రి బాయి పుస్తకాలు, పుష్పం తో నిర్వాహకులు ఘనంగా సన్మానించ్చారు. ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మాదేవిని అభిషేక్ వందన సమర్పణ చేశారు.

# హుస్నాబాద్‌కు వన్నె తెస్తా

## పర్యాటక ప్రాంతంగా.. 'ఎల్లమ్మ చెరువు'



- రూ.18 కోట్లతో చెరువు కట్ట అభివృద్ధి
- మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తా
- ప్రభుత్వ స్థలాలను గుర్తించి ట్రాఫిక్ పార్క్ ఏర్పాటు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మైనారిటీ గురుకులం ఆకస్మిక తనిఖీ
- విద్యార్థినులతో క్యూ పాటిస్తూ కలిసి భోజనం చేసిన మంత్రి
- విద్యార్థినుల ఆరోగ్యపరమైన అంశాలలో జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచన

**సిద్దిపేట, జనవరి 5 సిరి న్యూస్ :** హుస్నాబాద్ కు తలమానికమైన ఎల్లమ్మ చెరువు చారిత్రాత్మక ప్రాంతంను సుందరీకరణలో భాగంగా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆదివారం సుమారు 18 కోట్ల వ్యయంతో ఎల్లమ్మ చెరువు కట్ట అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యేలా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో లోకల్ బాడీస్ కలెక్టర్ గరీమా అగర్వాల్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించగా మున్సిపల్ సమావేశంలో వీడియో రూపంలో వీక్షించామని తెలిపారు. సోమవారం నుండి చెరువు కట్ట అభివృద్ధి పనులు ప్రారంభం అవుతాయని.. కట్టపై ఉన్న మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తా అన్నారు. పర్యాటక ప్రాంత అభివృద్ధిలో భాగంగా రద్దీ పెరిగిన పార్కింగ్ సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఎల్లమ్మ చెరువు నుండి పందిల్ల వరకు రూ.3 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సుమారు రూ.17 కోట్లతో ఆరేపల్లి బతుకమ్మ ఘాట్, పల్లె చెరువు, కొత్తచెరువు సుందరీకరణలో భాగంగా అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు. పట్టణ జంక్షన్ లకు రూ.50 లక్షల చొప్పున రూ.2 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రతి వార్డుకు 50 లక్షలతో అభివృద్ధి.. ప్రతి కుల సంఘాలకు రూ.55 లక్షలతో కమ్యూనిటీ హాల్ లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పట్టణంలో సిసి రోడ్లు, మురుగు కాలువలు నిర్మాణం పూర్తి చేసుకున్నామని అన్నారు. గ్రామ దేవతలైన ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మలకు చేయాలని అన్నారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్ కింద ప్రభుత్వ స్థలాలను గుర్తించి ట్రాఫిక్ పార్క్ తదితర వాటిని ఏర్పాటు చేయాలని సూచించారు.

### మైనారిటీ గురుకులాన్ని ఆకస్మిక తనిఖీ...

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం విద్యకు ప్రధాన ప్రాధాన్యత కల్పిస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెంచిన డైట్ చార్జీలు అమలవుతున్న నేపథ్యంలో కామన్ మెనూపై విద్యార్థినులతో ఆరా తీశారు. విద్యార్థినులతో క్యూ పాటిస్తూ కలిసి భోజనం చేశారు. చదువు తోపాటు క్రీడలు, సైన్స్ ఇన్నోవేషన్ లో రాణించాలని విద్యార్థులకు సూచిస్తూ సీఎం కప్ లో రాణించిన బాలికలను అభినందించారు. గురుకుల పాఠశాలలో ఎన్ సిసి, ఎన్ఎస్ఎస్, రెడ్ క్రాస్ ప్రవేశపెడతామని తెలిపారు. జీవితంలో లక్ష్యసాధనలో ఎలా విజయం సాధించవచ్చో పేర్కొంటూ విద్యార్థులకు గతంలో సాధించిన విజయాలను కథ రూపంలో వివరించారు. సివిల్స్ ఆల్ ఇండియా టాప్ ర్యాంకర్ హైదరాబాద్ కలెక్టర్ తో విద్యార్థినులతో మాట్లాడించారు.



విద్యార్థినుల ఆరోగ్యపరమైన అంశాలలో జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. కాగా ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన తర్వాత తమకి నాణ్యమైన ఆహారం అందుతుందని కామన్ డైట్ లో శ్రేష్టమైన ఆహారాన్ని అందిస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థినులు ధన్యవాదాలు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉన్న మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను డిగ్రీ వరకు అప్డేట్ చేయాలని.. విద్యార్థినుల పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి మైనార్టీ సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ తాఫ్సిర్ ఇక్బాల్, ముఖ్యమంత్రి సెక్రటరీ షానావాజ్ కాసిం లతో మాట్లాడించి సమస్యల పరిష్కారం కు చొరవ చూపారు. వ్యవసాయ నేపథ్యం నుండి వచ్చిన వారే అని క్యాబినెట్ సమావేశంలో రైతు భరోసా 10 వేల నుండి 12 వేలకు పెంచడం.. భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేలు.. కొత్త రేషన్ కార్డులు జనవరి 26నుండి ప్రభుత్వం ఇస్తుందని తెలపడంతో తమ తల్లిదండ్రులకు ప్రభుత్వం ఇస్తున్న భరోసాతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆర్డిఓ రామ్మూర్తి, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు

- శాంతి భద్రతల పరిరక్షణలో ఎంతో ఉపయోగం
- మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి
- జీడిపల్లి గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్పీ
- రూ.12లక్షలతో సీసీకెమెరాలను ఏర్పాటు చేయించిన వెంకటరమణ దంపతులను అభినందించిన ఎస్పీ



**మనోహరాబాద్. జనవరి 5 సిరి న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ, దొంగతనాల నివారణ కోసం సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. మండలంలోని జీడిపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన వెంకటరమణ దంపతులు వారి తల్లిదండ్రులైన మే, అనంతరాములు, సోదరుడు విజయ ప్రసాద్ జ్ఞాపకార్థం జీడిపల్లి తో పాటు మధిర గ్రామమైన గొల్లపల్లి లో రూ. 12 లక్షల సొంత ఖర్చుతో 68 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆదివారం మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, సీఐ రంగకృష్ణ, స్థానిక ఎస్సై సుభాష్‌గౌడ్ లతో కలిసి ఎస్పీ స్థానిక గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సి సి ఫుటేజ్ లను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న జీడిపల్లి గ్రామం దినదినముగా అభివృద్ధి చెందడంతో పాటు పారిశ్రామిక ప్రాంతంగా ఎదగడంతో ఇతర రాష్ట్రాల కార్మికులు ఇక్కడికి వచ్చి పనులు చేస్తుంటారని తెలిపారు. కొంతమంది వ్యక్తులు శాశ్వతంగా ఉన్న మరి కొంతమంది వ్యక్తులు కొన్ని రోజుల పాటు పనులు చేసి గ్రామాల మీద పడి దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడి వెళ్ళిపోతుంటారని అలాంటి వారి జాడ కోసం ఈ సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. గ్రామానికి ఎంతో ఉప యోగపడే ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ఎంతో దోహమని వెంకటరమణ దంపతులను ఎస్పీ అభినం దించారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని మరిన్ని గ్రామాలలో ఇలాంటి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. శాంతి భద్రతలు అదుపులో ఉండడానికి, దొంగతనాల నివారణ, గ్రామాలలో సంచరించే గుత్తి తెలియని వ్యక్తుల ఆచూకీ ఈ సీసీ కెమెరాల ద్వారా ఎంతో ఉపయోగపడుతుందని గుర్తు చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసుకునే వ్యాపారాలు తప్పనిసరిగా తమ వ్యాపార సంస్థల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు . అలాగే హైవే రోడ్డుపై జరిగే ప్రమాదాలను గుర్తించడానికి తూప్రాన్ డిఎస్పీ, సిఐ, ఎస్ఐల ప్రత్యేక చొరవతో 50 కెమెరాలను ఏర్పాటు చేశారని ఎస్పీ గుర్తు చేశారు.



# లింగాయత్‌ల మద్దతు మరువలేనిది

- జిల్లా భవనం నిర్మాణానికి కృషి చేస్తా
- ప్రతి ఎన్నికల్లో లింగాయత్ సమాజం నా వెంటే ఉంది
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి టౌన్, జనవరి 5(సిరి న్యూస్) : సంగారెడ్డి జిల్లాలో వీరశైవ లింగాయత్ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా నూతన కార్యవర ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న వీరశైవ లింగాయత్ జిల్లా కార్యవరానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపి వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చుంటే జిల్లా వీరశైవ లింగా యత్ జిల్లా భవనానికి కోటి రూపాయలు మంజూరు చేయించేవాడినన్నారు. గత ప్రభుత్వం హయాంలోనే మాజీ మంత్రి హరీష్ రావు చొరవ తో జిల్లా భవన స్థలం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వం మారినా జిల్లా భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. ప్రతి ఎన్నికల్లో లింగాయత్ సమాజం నా వెంట ఉండి నాకు పూర్తి మదతునిచ్చారని తెలిపారు. వారి అభ్యున్నతికి కచ్చితంగా కృషి చేస్తానని హామీనిచ్చారు.







# ఆత్మ రక్షణకు కరాటే దోహదం

- యుద్ధకళగా ప్రచారంలోకి వచ్చిన కరాటే వ్యాయామంగాను పనికొస్తుంది
- మహిళలు తమ రక్షణ కోసం కరాటే ను నేర్చుకోవాలి
- నీలం మధు ముదిరాజ్
- సక్సెస్ షోటోకాన్ కరాటే 8 వ రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం
- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి ప్రారంభించిన నీలం మధు



**పటాన్‌చెరు, జనవరి 5 సిరి న్యూస్:** స్వీయ ఆత్మరక్షణకు క్రమశిక్షణకు కరాటే విద్య దోహదం చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఆదివారం సంగారెడ్డి నియోజకవర్గం కంది మండలం ఎద్దుమైలారం గ్రామ పరిధిలోని ఓడిఎఫ్ సారత్ కమ్యూనిటీ హాల్లో నిర్వాహకులు శ్రీనివాస్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8 వ స్టేట్ లెవెల్ సక్సెస్ షోటోకాన్ కరాటే పోటీలను సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి ప్రారంభించారు. నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు మాట్లాడుతూ యుద్ధకళగా ప్రచారంలోకి వచ్చిన కరాటే వ్యక్తిగత ఆత్మ రక్షణతో పాటు వ్యాయామంగాను పనికొస్తుందన్నారు. మహిళలు తమ రక్షణ కోసం కరాటే ను నేర్చుకోవాలని వారు సూచించారు. కరాటే శిక్షణ అందిస్తూ ఎంతోమంది కరాటే సాధకులను తయారు చేస్తున్న సక్సెస్ షోటోకన్ కరాటే నిర్వాహకులను నీలం అభినందించారు. భవిష్యత్తులో కరాటే యోధులకు పూర్తిస్థాయిలో తన సహాయ సహకారాలు అందిస్తానని నీలం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి రాజు, తలారి ఈశ్వర్, ex సర్పంచ్ మల్లారెడ్డి,మోకిలా వెంకటేష్, రాజు గౌడ్,బాలు,సతీష్, పాండు,గోపాల్, నిర్వాహకులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.